RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 259 పేజీలు - 08 మంగళవారం 12 ఆగస్టు 2025

## 14న బిజెపి తిరంగా యాత్ర

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** ప్రజల్లో దేశ భక్తిని మరింత ఇనుమడింపజేసేందుకు ఈ నెల 14న హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా) పేరిట పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 15 వేల మంది విద్యార్థులతో తిరంగా యాత్ర నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 14న ఉదయం 10.30 గంటలకు ప్రారంభించే ఈ యాత్రలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని దేశ భక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 లక్షల ఇళ్ళపై త్రివర్ణ పతకాలు రెపరెపలాడాలని లక్షంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విగుణీకృతమైన ఉత్సాహంతో రంగంలోకి దిగారని అన్నారు. ఎవరికైనా మువ్వన్నెల జెండా అవసరమైతే ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ యాత్ర చేపడుతున్నామని రాంచందర్ రావు వివరించారు.



## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తం

### ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ

### ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి మిగతా2లో...

## ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

### - కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు మిగతా2లో...

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

### బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. మిగతా2లో...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేప్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

### మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్టు11:** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేప్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. మిగతా2లో...




## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

### రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల మిగతా2లో...

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు. ఈ బిల్లు మిగతా2లో...

## సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

### షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు

### కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టు విడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ-ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతి నిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల మిగతా2లో...

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

### కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ

### బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా




**తొలి అక్షరం/గజ్వెల్,ఆగస్ట్11:** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన మిగతా2లో...



## వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

### హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

## కాగ్ త్రైమాసిక నివేదిక

### ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగి స్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం మిగతా2లో...

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజీ తరువాయి)

లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# కాగ్ త్రైమాసిక నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు అయిన సెలెక్ట్ కమిటీ సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్స్ బిల్లును , నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు-40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వేతనాలు పెంచా లని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విష యం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

## ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్11:** సిఎంపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్ పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్ ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయ మూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజు ల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంనాలుగు వారాలకు వాయిదా వేసింది.

# తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**● అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 11:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో సోమవారం స్థానిక జమా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షులుగాబీ ఎండి మౌలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్‌మొహినోద్దీన్, సహాయ కోశాధికారిగా, ఎస్ డి.చాంద్ పాషా,కమిటీ మెంబర్స్ ఎండి అబ్దుల్ గని ఎండి అమినుల్ ఇస్లాం ఎండి ఎజాజ్ ఎండి యాకూబ్ ఎండి ఇమ్రాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దిన్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన మాతోటి ముస్లిం సోదరులందరికీ పేరు- పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలుపుతూ మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో శివాలయంలో ఘనంగా అభిషేకాలు

**● వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు ● శివాలయంలో భక్తుల సందడి ● ఆలయ అర్చకులు వచ్చనూరి దేవేంద్ర శర్మ**







**తొలి అక్షరం/నరసింహులపేట,ఆగస్టు11:** నరసింహులపేట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం శివాలయంలో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు ఈ పూజల్లో పాల్గొని, కుంకుమార్చనలు, నూతన వాహనాలకు పూజలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వచ్చనూరి దేవేంద్ర శర్మ మాట్లాడుతూ... శ్రావణ మాసంలో శివలింగానికి అభిషేకాలు చేయడం వలన శుభ ఫలితాలు, సంతోషం, ఐశ్వర్యం కలుగుతాయని తెలిపారు.శ్రావణ మాసంలో ప్రతి సోమవారం శివారాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ రోజుల్లో భక్తులు ఉపవాసాలు ఉండి, శివలింగానికి అభిషేకాలు, బిల్వ పత్రాలు సమర్పించి పూజలు చేస్తారని వివరించారు. **అభిషేకం చేసే విధానం: స్నానం:** సూర్యోదయానికి ముందే నిద్రలేచి, స్నానం చేసి శివాలయానికి వెళ్లాలి. **అభిషేకం:** శివలింగానికి పాలు, గంగాజలం, పంచామృతం, తేనె వంటి వాటితో అభిషేకం చేయాలి. **పూజ:** బిల్వ పత్రాలు, శమీ పత్రాలు, పువ్వులు, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించాలి. **మంత్రాలు:** 'ఓం నమః శివాయ', 'శివ పంచాక్షరి' మంత్రాలను పఠించాలి. **దానం:** పేదవారికి, అవసరమైనవారికి దానం చేయడం వలన పుణ్యం లభిస్తుంది. **నియమాలు:** అభిషేకం చేసేటప్పుడు ముఖం ఉత్తరం లేదా తూర్పు వైపు ఉండేలా చూసుకోవాలి.శివలింగం చిన్నదిగా ఉంటే మంచి ఫలితాలుంటాయి.శివునికి ప్రీతికరమైన బిల్వ పత్రాలు, శమీ పత్రాలు సమర్పించాలి.కోరుకున్న కోరికలను మనసులో తలుచుకుని శివుడిని ప్రార్థించాలి. **ప్రయోజనాలు:** శివుని అనుగ్రహం లభిస్తుంది.కుటుంబంలో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం చేకూరుతాయి.గ్రహ దోషాలు తొలగిపోతాయి.ఆరోగ్యం, దీర్ఘాయువు లభిస్తాయి.శ్రావణ మాసంలో శివాలయాల్లో జరిగే అభిషేకాల్లో పాల్గొనడం ద్వారా శివుని అనుగ్రహాన్ని పొందవచ్చని అర్చకులు తెలిపారు.సోమవారం ఆలయంలో భక్తుల సందడితో శివాలయం మారుమోగిపోయింది. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**- భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావులహరిశ్ రెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో హై స్కూల్ సెంటర్లో రజక సంఘం సభ్యులు ఏర్పాటు చేసుకున్న వీరనారి తొలి దశ తెలంగాణ ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంత రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కిఅశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,రామరాపు రాము,తాళ్లపెల్లి భాస్కర్,రజక సంఘ కులస్తులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**● యూరియా బ్లాక్ మార్కెట్‌ను నివారించాలి**

**● రైతులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం**

**● రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి**

**● బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు, సంతోష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 11:** రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అరిష్టమని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి,బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు ,సంతోష్ ,బాలాజీ లు అన్నారు రైతులతో కలిసి తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సోమవారం అన్నారం రోడ్డు వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా షాపు ముందు రోడ్డుమీద ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సకాలంలో రైతులకు యూరియా అందించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు అన్నారు.యూరియా బ్లాక్ మార్కెటింగ్ ద్వారా అధిక ధరలకు ప్రైవేట్ షాపులు అమ్ముతున్నారని దీన్ని అధికారులు అరికట్టాలని వారు అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ప్రైవేటు షాపులు యూరియాను అమ్ముతున్నాయని, దీనిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో రైతుల జీవితాలు ఆగమవుతున్నాయని అన్నారు. షాపు నిర్వాహకులు యూరియాను ఇచ్చేటప్పుడు యూరియాతోపాటు గుళికలో లింకులు పెట్టి ఇస్తున్నారని రైతులు అనవసరంగా డబ్బులు పోగొట్టుకుంటున్నామని వాపుతున్నారు.రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాకన్నా, వీరన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**● (ఇంచార్జి) కలెక్టర్... లెనిన్ వత్సల్ టోప్పో...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 11:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ )అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. బయ్యారం మండలానికి చెందిన షబీరుద్దీన్ తను ఉన్నత విద్యను చదివి ఉన్నానని బయ్యారంలో మీ సేవా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.డోర్నకల్ మండలం,ఎర్రమట్టి తండ కు చెందిన జి.పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటు తో మరణించారని తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు.జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్నానని గత 11 నెలలుగా జీతం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తీసివేసారని తనకు తన ఉద్యోగంతో పాటు జీతం ఇప్పించాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి ( 84 ) వచ్చాయి అట్టి ధరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు సత్వర చర్యలకై ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం,ఎల్.డి.ఎం.పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వీరన్న,మెప్మా అధికారి విజయ కలెక్టరేట్ పలు సెక్షన్ ల సూపరింటెండెంట్ లు మదన్ మోహన్,వినోద్,రాఘవరెడ్డి,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో లయన్స్ క్లబ్ చేంజ్ మేకర్స్ సెక్రటరీగా ముప్పిడి రవి ప్రమాణస్వీకారం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 11:** సికింద్రాబాద్‌లోని లయన్స్ లీడర్‌షిప్ ఇన్స్టిట్యూట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ తన చార్టర్ ప్రెజెంటేషన్ మరియు ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజంలో సామాజిక మార్పు, వ్యాపార, నాయకత్వం సాధికారత మరియు సేవలో కొత్త ప్రమాణాలను సృష్టించడమే ఈ క్లబ్ లక్ష్యం.ముప్పిడి రవి షాద్ నగర్ దగ్గర అన్నారం గ్రామంలో జన్మించినప్పటికి మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్ గా మరియు జిత్వ మైండ్స్ అనే సంస్థ ను స్థాపించి డిజిటల్ మార్కెటింగ్ సేవల్లో రాణిస్తూ తమవంతు కృషిగా సమాజసేవ కోసం, యువతలో మార్పు తేవడానికి పాటుపడుతున్న గొప్ప వ్యక్తి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా లయన్స్ గంపా నాగేశ్వర్ రావు పీ ఎమ్ జె ఎఫ్ 320హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు చార్టర్ ప్రెజెంటర్‌గా,లయన్స్ ఎన్. మనోహర్ రెడ్డి పి ఎమ్ జె ఎఫ్ 320హెచ్(ఎమ్ సి వి సి%ఐ%ఐ పి డి జి) ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ చేంజ్ మేకర్స్ నాయకత్వ బృందం లయన్స్ డా.వడ్నాల ప్రభాకర్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ రవి ముప్పిడి చార్టర్ సెక్రటరీ లయన్ పెంట శ్రవణ్ కుమార్ చార్టర్ ట్రెజరర్ ఈ సందర్భంలో ప్రముఖులు లయన్ ముస్త్యాల కమలాకర్ పి ఎమ్ జె ఎఫ్ లయన్ ఎస్. పి.యాదగిరి రెడ్డిఎమ్ జె ఎఫ్ లయన్స్ టీ. రమేష్ కుమార్, లయన్ ఆర్. ఎస్. వాసు హాజరై, క్లబ్ భవిష్యత్తు సేవా ప్రణాళికలకు ఆశీస్సులు అందించారు.చేంజ్ మేకర్స్ బృందం బిసినెస్ ఎంపవర్ సర్వీస్ ట్రైనింగ్ లయన్స్ నినాదాన్ని నిలబెట్టుకుంటూ, హైదరాబాద్ సమాజానికి ప్రభావవంతమైన సేవా కార్యక్రమాలు అందించేందుకు ప్రతిజ్ఞ చేసారు.

# ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 11:**తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యం లో మహబూబాబాద్ మండలం, కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ 50 మంది విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. సభాధ్యక్షులు డి శివలక్ష్మి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ఉండాలనే ఉద్దేశంతో ఏకరూప టీ షర్ట్స్ లు అందివ్వడం జరగింది. స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య,సభ్యులు రామ సహాయం రాధిక ఉపాధ్యాయులు సోమ రవి, బి.సంధ్యలు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు,వీరిశెట్టి వినోద్,నగేష్ పాఠశాల ఉపాధ్యాయలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 11:** జిల్లా బీసీ సేన సదర్ శ్రీనివాస్,అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కలకు రాఖీ కట్టి అన్నాచెల్లెలు అనుబంధాన్ని మరింత బలపరిచారు.అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు భాష వరలక్ష్మి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు వసంత, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,నందిగామ మండల ఉపాధ్యక్షులు మొగిలేటి నరసింహులు,ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు రవి,జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కల జలజ,షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షురాలు బాలమణి పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన మహిళలు

**- గ్రామంలో ఘనంగా బోనాల పండుగ**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 11:** రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరిగినది మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారికి వారి యొక్క మొక్కులు చెల్లించినారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండలో తెలంగాణ సెంటర్ దగ్గర నంగునూరు వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్ , నెక్కొండ పట్టణ మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య , కలిసి పాల్గొనడం జరిగింది.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్ధిక సహాయం.



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో సోమవారం గజ్జెల్లి హరిబాబు (31) అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 20,000 రూ.లను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగినది. మాజీ వైస్ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, ఆలంశెట్టి పరశురాములు, మాజీ వార్డ్ మెంబర్స్ వడ్డబోయిన సుధాకర్,గజ్జెల్లి పరుశురాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకరి అంజయ్య , కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి నరసయ్య,గజ్జెల్లి యాదగిరి,గజ్జెల్లి జానీ, జంపాల మచ్చగిరి,కొత్తపెల్లి సత్తయ్య, ఆలంశెట్టి యాదగిరి, అల్లం శెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన సంతోష్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం రోజు యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే నివాసంలో సలహాదారులు సంతోష్ చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ధీరవత్ సురేష్ నాయక్ మోహిన్ మారెమ్మలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములుగు నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాత్రి మహేష్, పాల్గొన్నారు

## సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు

### - వ్యవసాయ శాఖ - ఆత్మకూరు(ఎం)




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం (2025-26)కింద ఆత్మకూరు(ఎం) మండలానికి 76 బ్యాటరీ స్ప్రేయర్స్,12 పవర్ స్ప్రేయర్స్, 4 రోటవేటర్స్,1 సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, 3 డిస్క్ హారో /కల్టీవేటర్స్ / ఎంబి ప్లవ్, 1 బండ్ ఫార్మర్,1 బ్రష్ కట్టర్,1 పవర్ టిల్లర్,1 స్ట్రా బేలర్, మంజూరు చేయడం జరిగింది. ఆసక్తి గల రైతులు ఆగస్టు 14 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి. అప్లికేషన్ ఫారంతో పాటు ఆధార్ కార్డు, పట్టా పాసుబుక్ జిరాక్స్, ట్రాక్టర్ పరికరాలకు ట్రాక్టర్ ఆర్సీతో పాటు ఫోటో జత చేసి క్లస్టర్ రైతు వేదికలలో ఏఈఓలు, ఏఓకు అందజేయాలనీ, ఎస్సీ ఎస్టీ, మహిళా రైతులకు50 శాతం సబ్సిడీ, తదితరులకు 40శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారిణి బి.పూజా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

### ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం": ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 11:** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ముఖ్య అతిదిగా సోమవారం దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గిరిజన గ్రామాలలో, జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ద్వారా నిర్దిష్ట వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపు, ముందస్తు నిరోధక చర్యలను విస్తృతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మాట్లాడుతూ,ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లో పిల్లలందరూ,పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వబడతాయని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం ఆల్బెండజోల్ మాత్రలు చూర్ణం చేసి అందించాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకు మాత్రమే చూర్ణం చేసి పరిశుభ్రమైన త్రాగునీటితో అందించాలని, మూడు సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న పిల్లలు ఆల్బెండజోళ్ళు మాత్రమే సరిగ్గా నమిలి పరిశుభ్రమైన త్రాగునీటితో మింగాలని, ఆల్బెండజోల్ మాత్రమే ఇంటికి ఇవ్వరాదని పేర్కొన జరిగింది. ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం వల్ల, పోషకాహార లోపం అధిగమించవచ్చని,రక్తహీనత భారం తగ్గుతుందని, కడుపునొప్పి,వికారం, వాంతులు విరోచనాలు, తగ్గించుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం,స్థానిక వైద్యాధికారి డాక్టర్ యమునా,ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ప్రిన్సిపల్ రమేష్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సూపర్వైజర్ కేఎల్ఎన్ స్వామి, గోపీచంద్, లో కియా, హెల్త్ అసిస్టెంట్ సర్దార్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచకొండ లక్ష్మీ వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు తల్లి రాచకొండ లక్ష్మి అనారోగ్యంతో మరణించగా దశదినకర్మ కి హాజరై చిత్రపటానికి పూలు వేసి, నివాళు లర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి , మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, కర్ర చెన్న రెడ్డి,సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మహ్మద్ అన్వర్ , వజ్రాల శేఖర్ రెడ్డి, రామరావు రాము, బాధవత్ బీమన్న,తల్లపెల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నూరి కార్తీక్ తదితరులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి... కరపత్రం విడుదల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు. బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ,బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీ లంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారు. ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు. బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు. బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమా హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్నారు. బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంపత్, మంజుల, శిరీష గౌడ్, ఉమా రెడ్డి, స్నేహ, రమాదేవి, ఉదయ్ శ్రీ, మానస, ప్రత్యూష, విగ్నేశ్వరి,పాల్గొన్నారు.

## మెట్టు మధన్ మోహన్ రెడ్డి నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మెట్టు నరసింహ రెడ్డి తండ్రి మెట్టు మధన్ మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా చిత్రపటానికి పూలు వేసి కుటుంబసభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్,మాదటి శ్రీనివాస్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరాబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, కర్ర చెన్న రెడ్డి,సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మహ్మద్ అన్వర్, వజ్రాల శేఖర్ రెడ్డి,రామరావు రాము,బాధవత్ బీమన్న,తల్లపెల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నూరి కార్తీక్,తదితరులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## క్రాంతి హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం.


- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్, ఆరోగ్యశాఖ అధికారి ఎం, రవిచందర్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్లో జాతీయ నులిపురుగుల( నట్టల ) నివారణ దినోత్సవాన్ని ఆగస్టు 11 న పాఠశాలలోని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ అధికారి ఎం, రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో ఎదుగుదలను, నిషేధిస్తూ అనారోగ్య పరిస్థితులు కలిగించే ఈ నటల నివారణ గోలీలను ఎదుగుదల లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది ఏ ఎన్ ఎం నాగలక్ష్మి,ఆశా పద్మ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించడం జరిగింది. అయితే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర యొక్క సూచన మేరకు అనారోగ్య పరిస్థితులు ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు కాకుండా ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్క బాల,బాలికలందరికీ జాతీయ నులిపురుగుల (నట్టల) ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎం నాగలక్ష్మి ఏఎన్ఎం, ఆర్, పద్మ ఆశ లతోపాటు పాఠశాల యాజమాన్యం పి సుమన్, ఏ సదానందం, జి సంపత్, బి రమేష్, సిహెచ్ సూరయ్య, సిహెచ్ రాజమౌళి, మాధవి, పద్మ,శిల్పా,రవళి,పీఈ టీ అనిత లు మిగతా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బబ్బూరు అశోక్ గౌడ్ పిల్లల నూతన పట్టువస్త్రాల అలంకరణ మహోత్సవం

- హాజరైన మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నాయకులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**హైదరాబాద్ ఆదివారం రాత్రి పీర్జాదిగూడలో అమ్మ శబరి డిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో హెచ్ఎంటివీ రీజినల్ కో ఆర్డినేటర్ బబ్బూరు అశోక్ గౌడ్ పిల్లల నూతన పట్టువస్త్రాల అలంకరణ మహోత్సవానికి కుటుంబ సభ్యులతో కలసి హాజరై, చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్ష మయ్య గౌడ్ ,డా.గాదరి కిశోర్ కుమార్ , కంచర్ల భూపాల్ రెడ్డి ,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి , ఒంటెద్దు నర్సింహ రెడ్డి,గుజ్జ యుగంధర్ రావు , జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కామరాతిదేవి మాంకాలమ్మ బుగ్గ పోచమ్మలకు బోనాలు సమర్పణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం నాంచారిపేటలో ఆదివారం రోజున సాయంత్రం శ్రావణ మాసం సందర్భంగా నాంచార్ పేట గ్రామంలోని బీరప్ప కామ రాతి దేవి మాంకాలమ్మ బుగ్గ పోచమ్మ శ్రీ బీరప్ప కురుమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు యూత్ సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**పేదరికం నిర్మూలన కోసం తొలి అడుగు**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**
**హాజీపల్లిలో మొదటి ఇందిరమ్మ ఇల్లు పూర్తి.**
**గృహప్రవేశం చేసిన లబ్ధిదారురాలు స్వరూప**
**ఆడపడుచులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే**
**ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**
**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, పార్టీ నేతలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 11:** పేదరికం నిర్మూలన కోసం తొలి అడుగు పడిందని, పేదల సొంతింటి కల నిజం చేస్తూ ప్రతి పేదవాడికి సొంతింటి భాగ్యం కల్పించాలన్న లక్ష్యంతో మహనీయురాలు ఇందిరాగాంధీ ఆశయాల స్ఫూర్తితో ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సహకారం చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం ఆదర్శ గ్రామం హాజీపల్లిలో మొదటి ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారురాలు స్వరూప కు కాంగ్రెస్ ప్రభుత్వం కానుకగా అందజేసింది. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు స్వరూప సోమవారం ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ నేత మాజీ డిప్యూటీ సర్పంచ్ సుదర్శన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నేతలు పలువురు హాజరై లబ్ధిదారురాలు స్వరూప ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారురాలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ స్వరూప ఆడపడుచులకు నూతన వస్త్రాలను అందజేశారు. **నా లక్ష్యం ఒక్కటే... ఎమ్మెల్యే శంకర్** ప్రజా జీవితంలో ప్రజల అవసరాలకు అనుకూలంగా పనిచేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హాజీపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో పేద ప్రజలకు కూడు, గూడు, అందించాలని పనిచేస్తున్నామని, అందుకు అనుగుణంగా కూడుగా సన్న బియ్యం, గూడుగా ఇంద్రమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, మన నియోజకవర్గంలో 3500 నిర్మింప తలపెట్టామని ఆయన తెలిపారు. స్థానిక అధికారుల సహకారంతో 3500 ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని సైతం త్వరలోనే లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే మరో మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గానికి మరో 10, 15 వేల ఇండ్లను నిర్మించి పేద ప్రజలకు అందజేయాలననే లక్ష్యంతో పని చేస్తున్నామని ఆయన తెలిపారు. పేద ప్రజలకు గూడు అందజేయడంలో చాలా సంతోషంగా ఉందని, ఆడపడుచులకు హిందూ సంప్రదాయం ప్రకారం నూతన గృహప్రవేశం అనంతరం కొత్త వస్త్రాలను అందజేయడం అనవైతి అని, అదేవిధంగా నేడు ఇందిరమ్మ లబ్ధిదారురాలు అయినా స్వరూపు ఆడపడుచులకు తన వంతుగా నూతన వస్త్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. **ఆదర్శ గ్రామానికి అన్ని సమస్యలు తీరుస్తాం.** 2004 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో షాద్ నగర్ నియోజకవర్గం నుంచి హాజిపల్లి గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచిందని, అప్పటి సర్పంచ్ జంగమ్మ ఆధ్వర్యంలో గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నేడు అదే గ్రామానికి చెందిన మాజీ డిప్యూటీ సర్పంచ్ సుదర్శన్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పేద ప్రజలకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న సుదర్శన్ కు గ్రామం అండగా నిలవాలని ప్రజా ప్రతినిధిగా నిలబెట్టాలని ఆయన కోరారు. ఒక ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే సత్తా సుదర్శన్ కు ఉందని ఎమ్మెల్యే కొనియాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు నివేదిక అందజేస్తే అందుకు అనుగుణంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, ఎండీ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీఓ బన్సీలాల్, లింగారెడ్డి గూడా అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, నాయకులు, గ్రామస్తులు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్నికల సంఘం

**• సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:** రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్త అన్న విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సమస్థగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఘరానా మోసాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో "నిరసన" కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని అన్నారు. బీహార్లో భారత ఎన్నికల సంఘం చేసిన పని దేనికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్లో పేర్లు చోటు పొందాయనిన్నారు. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ఇప్పుడేమో ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎట్లా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని వారు అన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారని అన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి భారత ఎన్నికల సంఘాన్ని ఒక పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావడానికి ప్రజలను మోసగిస్తూ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల కాలంలో జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఈ తంతే కొనసాగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. బీహార్ లో జరిగిన ఓటర్ల అవకతవకలపై విచారణ చేపట్టాలని నర్సింహ కోరారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూ రి మల్లేశం, వనం రాజు, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమ ణి, కమిటీ సభ్యులు అబ్దులాపురం వెంకటేష్, వల్దాస్ అంజయ్య, నాయకులు లావుడియ రాజు,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, మైసోల్ల నరెందర్, సతీష్, మహేష్,నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న చలో ఆలేరు

**• వృద్ధులకు వితంతువు వికలాంగుల చేనేత గీత బీడీ ఒంటరి మహిళలకు 2000 రూపాయలు నుండి 4000 పెంచాలని మరియు వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తుర్కపల్లి మండల కేంద్రంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ఒంటరి మహిళల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కర్ణాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,హాజరై మాట్లాడుతూ ఆగస్టు 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆలేరు టౌన్ యందు ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా వైఎస్ఎస్ గార్డెన్ యందు వృద్ధులు వితంతులు వికలాంగులు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకై తరలి రావాలని పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, స్వప్న, కృష్ణ, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రామచంద్రం, బాల నరసయ్య, బండారి శాంతమ్మ, ఎడపల్లి బాలమ్మ, నాగపూర్ చంద్రకళ, చాడ సత్యమ్మ,సబిత, ఆకుల చంద్రమ్మ, ఆకుల నరసయ్య పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ కరాటే అండ్ కుంగ్ ఫు టైక్వాండో పోటీలు

**• న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల ప్రతిభ**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 11:** బాల బాలికల వారి తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల యందు శిక్షణ ఇవ్వడానికి ప్రోత్సహించాలని గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ అన్నారు. శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ కరాటే అండ్ కుంగ్ ఫు టైక్వాండో ఛాంపియన్షిప్ 2025 రోజి గార్డెన్ ఫంక్షన్ హాల్ బోయపల్లి గేట్ మహబూబ్ నగర్ జరిగిన కరాటే కుంగ్ ఫు పోటీలలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీకి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానం రాహుల్, చేతన్, ప్రేమ్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అన్ని రాష్ట్రాల నుంచి విచ్చేసిన కుంగ్ ఫు, కరాటే, టైక్వాండో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం అలానే మహబూబ్ నగర్ లో 4వ నేషనల్ కరాటే, కుంగ్ ఫు, టైక్వాండో నిర్వహించిన వెంకటేష్ మాస్టర్ కి అభినందనలు తెలిపారు. బాల బాలికల వారి తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల యందు శిక్షణ ఇవ్వడానికి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ కనకం యాదవ్, బాలరాజ్ మాస్టర్, నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ), శివ కృష్ణ మాస్టర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు డోలును కొట్టిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం రోజున కురుమ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఒగ్గుడోలును కొట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.వీరితోపాటు కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు లక్షతొంబైవేల రూపాయల నగదు అందజేత

**- నగదును అందచేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 11:** తనతల్లి జ్ఞాపకార్థంగా ప్రథమ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూ.ల నగదును వంకాయల నారాయణరెడ్డి మరియు కుటుంబ సభ్యులు అందజేశారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లక్షతొంబైవేల రూపాయల నగదును విద్యార్థులకు అందజేయాలని కోరారు ప్రతిఏటా తన తల్లి జ్ఞాపకార్థంగా పదో తరగతి ఫలితాల్లో మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఇలాగే ఐదు వేల రూపాయల నగదును అందజేస్తామని తెలిపారుబిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఎస్, నటరాజన్ మాజీ కౌన్సిలర్ యాదగిరి ఉన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:** యాదాద్రి యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన అంకం నరసింహ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరశురాములు జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 11:** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోదూరు పరుశరాములు గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపినారు.యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నవారు పరకాల అంజయ్య గౌడ్ హరిబాబు గౌడ్, గంగవరపు యాదయ్య గౌడ్, ఘనకాని శ్రీనివాస్ గౌడ్, కునూరు సుధాకర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు

**● కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు ● వ్యవసాయ సాగుకు జిల్లా అనుకూలం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ● ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ ● వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం: మంత్రి సీతక్క**







తొలి అక్షరం/ములుగు, ఆగస్టు 11 :ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం ప్రారంభం

**● నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధి పై ప్రభావం పడుతుంది ● ప్రారంభించిన శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ● డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం మండే హెచ్ ఓ**



తొలి అక్షరం/ఫరూక్ నగర్, ఆగస్టు 11: సోమవారం నా డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో షాద్ నగర్, ఫరూక్ నగర్ మండల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం పురస్కరించుకొని వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మన షాద్ నగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి స్కూలు మరియు జూనియర్ కాలేజీలు.. మొత్తం 689 స్కూల్లో ఉన్న, 1 నుండి 19 సంవత్సరములు గల పిల్లలు 87,642 మంది విద్యార్థులకు ఈరోజు విద్యార్థుల పేగులలో ఉన్న నులిపురుగులను , నివారించడానికి మన తెలంగాణ ప్రభుత్వము ఏర్పాటుచేసిన ఆల్బెండజోల్ మాత్రం విద్యార్థులకు మ్రింగించనున్నారు అని షాద్ నగర్ శాసనసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 122 వైద్య సిబ్బంది , 286 మంది ఆశాలు మరియు 318 మంది అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, విద్యార్థులందరికీ ఆల్బెండజోలు మాత్రలు వేసుకోవడం వలన వారు పేగులలో ఉన్న నులిపులను నివారించబడతాయని, విద్యార్థులలో రక్తహీనతను తగ్గిస్తుంది. అని, ఈ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది అని శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. విద్యార్థులు కడుపులో నులిపురుగులు ఉండవలన వాళ్ళు తీసుకున్న ఆహారము నులిపురుగులు తినడం వలన విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఎదుగుదల తగ్గిపోతుంది అని చెప్పారు. ఈ విద్యార్థులు ఈ మాత్రలు వేసుకున్న తర్వాత నులిపురుగులు నివారణ జరిగిన తర్వాత విద్యార్థులు ఆరోగ్యంగా హెల్తిగా దృఢంగా మానసిక అభివృద్ధి చెంది వాళ్ళ ఉపాధ్యాయులు చెప్పే పాటలను సిద్ధగా విని మంచిగా చదువుకోగలుగుతారని షాద్ నగర్ శాసనసభ్యులు చెప్పారు. అందువలన 1 నుండి 19 సంవత్సరంలో నీ విద్యార్థుల అందరికీ ఈరోజు ఆల్బెండజోలు మాత్రలు తప్పనిసరిగా మిగించవలసిన బాధ్యత, అందరి వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పైన ఉంది అని వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. అలాగే స్కూలు ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు స్కూల్లో ఉన్నత పాఠశాల కొత్త బిల్డింగును, స్కూలు చుట్టూ కాంపౌండ్ వాల్ ను మరియు అడిషనల్ గా మూడు గదులను, దాదాపు కోటి రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. తదుపరి డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగు ఉండటం వలన పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధి పై ప్రభావం చూపుతోందని, అందువలన పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు మ్రింగించడం వలన, విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా, వారిలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడి మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమమును ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 10 మరియు ఆగస్టు 10వ తారీఖున వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ లు అమృత, సువర్ణ, ఏఎన్ఎంలు స్వప్న , సుందరి, హెల్త్ సిబ్బంది రవికుమార్, లింగం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, డ%శీ%గు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరు బస్వం, శ్రీను నాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, కరుణాకర్, మరియు స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలు వెంటనే ప్రారంభించాలి

**● మెడికల్ కళాశాలలోని సమస్యలు పరిష్కారించాలి.. ● ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు**




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 11: ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు ధర్నా.అనంతరం సంబందిత రోడ్లు భవనాల శాఖ అధికారులతో చర్చలు,త్వరగా హస్టల్ ప్రారంబిస్తామని అధికారులు హమీ ఇచ్చారు.హస్టల్లు ప్రారంబించకపోతే ,మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయము ముందు ధర్నా చేస్తాం అని ఎస్.ఎఫ్.ఐ నేతలు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యాక్షులు బానోత్ సింహాద్రి, మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భాషాపాక పవన్,గుండ్ల రాకేష్, పట్టణ నాయకులు మహేష్,వినోద్ ,యాకన్న,వీరన్న,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలం: స్వామి బోధమయానంద



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:మన ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు పూజ్య స్వామి బోధమయానందజీ మహరాజ్ అన్నారు. సోమవారం ఉదయం ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో "స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానంద ఎన్నో కష్టాలను అధిగమించి అమెరికా వెళ్లి అక్కడ విశ్వమత మహా సమ్మేళనంలో పాల్గొని తన అమూల్యమైన సందేశాన్నిచ్చి ప్రపంచం తన పాదాల చెంత మోకరిల్లే విధంగా చేసాడని ఆయన అన్నారు. విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో జీవితాన్ని మలుచుకుని ఉత్తమ విద్యార్థులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్వామీజీ ఆకాంక్షించారు. దేశభక్తి కలిగి జీవించాలని ఉద్బోధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వివేకానంద చూపిన మార్గంలో నడిపించాలని సూచించారు. తాను జీవించిన అతి కొద్ది కాలంలోనే వేయి సంవత్సరాల వరకు చైతన్యాన్ని నింపేలా జ్ఞానాన్ని అందించారని తెలిపారు. మహాత్మాగాంధీ లాంటి దేశభక్తులు సైతం వివేకానంద స్ఫూర్తిని పొందారని చెప్పారు. విద్యాలయంలో ఆవిష్కరించబడిన ఆయన విగ్రహాన్ని ప్రతిరోజు దర్శించుకొని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి. రమేశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం. మౌనిక, ఆర్. పద్మలత పూర్వ విద్యార్థులు సుంకరి సృజన్, పత్తి ఆదర్శ్ , డా. పోరెడ్డి రంగయ్య, చింతకింది మురళి, దూడల వెంకటేశ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాగులో యాంత్రీకరణకి సబ్సిడీ పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలి



## నల్లు సుధాకర్ రెడ్డి... ఆత్మ కమిటీ చైర్మన్

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 11: సాగులో యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.కురవి రైతు వేదికలో జరిగిన విలేకరుల సమావేశంలో డివిజన్ వ్యవసాయ అధికారి విజయచందర్ తో కలిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సబ్సిడీతో యంత్ర పరికరాలను అందించకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అండగా నిలవడానికి,సీజన్లో సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతున్న క్రమంలో దుక్కులు దున్నడం, కలుపు తీయడం, పిచకారీ చేయడం, ఇలాంటి పనులు కూలీలు లేకుండా రైతు ఒక్కడే చేసుకోలేడు , మార్కెట్ లో ఎన్ని పరికరాలు వచ్చినా అవి రైతులకు అందుబాటు ధరలో లేక, రైతులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో కూలీల ఖర్చును, కొరతను అధిగమించడానికి తెలంగాణ ప్రభుత్వం రైతన్నకు చేయూతనివ్వడానికి రాయితీతో యంత్ర పరికరాలను ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మహిళా,సన్నా ,చిన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో, మిగతా రైతాంగానికి 40 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు తెలియజేశారు.మరిపెడ డివిజన్ కు 57 కోట్ల రూపాయలతో 63 రోటవేటర్స్ ,178 తైవాన్ పవర్ స్ప్రేర్స్, పవర్ వీడర్స్ 3, చేతి పంపులు 10, కొరకు మండలాల వారిగా ఆసక్తి ఉండి, అర్హులైన రైతులు ఈనెల 16 వరకు ఆయా మండల వ్యవసాయ అధికారులకు, లేదా వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేశ్వరి, విజయేందర్, రవళి పాల్గొన్నారు.

# జీవితం జీవించడానికే అర్ధాంతరంగా

# ముగించడానికి కాదు

**● ప్రతీ సమస్యకూ ఇదేనా పరిష్కారం? ● అనువంశిక ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచార్య**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు11:** ఓ అపరిచితుడి నుండి అర్ధ రాత్రి ఫోన్ వచ్చింది.విషయం అడిగాను. ఉరేసుకునేందుకు ఫ్యానుకు లుంగీ కట్టాను.ఇంటర్ నెట్ లో మీ “క్లినిక్”చూసి ఫోన్ చేసానన్నాడు, ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. నిద్రమత్తు విడిపోయింది,వెంటనే తేరుకున్నాను,మానవ ప్రయత్నం మొదలుపెట్టాను.చిన్నగా మాటలలో పెట్టి మీ నిర్ణయాన్ని రేపటికి వాయిదా వేసుకుని రేపు ఉదయం నా వద్దకు రాగలరా?మీకు ఓ మంచి గిఫ్ట్ ఇస్తాను, అంటూ ఈ చిన్న సూచనలు పాటించమన్నాను,కళ్ళు మూసుకుని ఓ వెయ్యి అంకెలు నెమ్మదిగా లెక్కిస్తూ ఓ గంట,ఓ సినిమాతో ఓ మూడు గంటలు, మీకిష్టమైన పాటలు వింటూ ఓ గంటా, శ్వాసమీదనే ధ్యాస పెట్టి దీర్ఘంగా శ్వాస పీల్చుతూ,వదులుతూ ఓ గంటా గడపండి, ఈ లోగా తెల్లవారుతుంది, వెంటనే నా దగ్గరకు రండి,మంచి గిఫ్ట్ ఇస్తాను,అప్పటికీ మీ నిర్ణయంలో మార్పులేకపోతే మీ ఇష్టం,రేపు రాత్రికి మీరనుకున్నది అమలుపరచండి..అని సూచించాను, అలాగేనంటూ అర్ధాంగీకారంతోనే రేపటికి వాయిదా వేసుకుని నా సూచనలు పాటించినట్టున్నాడు,తెల్లవారు ఝామునే నా దగ్గరికి వచ్చాడు,ఆ రాత్రి నాకు కాళరాత్రే అయ్యి నిద్రలోకూడా ఉలిక్కిపడుతూ లేస్తూ ఏమి వార్త వినాల్సి వస్తుందోనని నాలో ఒకటే ఆందోళన.నా ప్రయత్నం పాక్షికంగా ఫలించినట్టుంది,ఆ అపరిచితుడు వచ్చాడు, కూర్చోబెట్టి కాసిని మంచి నీరు తాగించి విషయమడిగాను, తాను జీవితంలో ఓడిపోయినట్లుగానూ, గెలిచే ఆశలు సన్నగిల్లినట్లుగానూ, నిరాశా నిస్పృహలు నిండిన ఆవేదనతో చెబుతూ కంటతడి పెట్టుకున్నాడు.ఆదరంతో సానుభూతిగా సావధానంగా విన్నాను,కొంతసేపు అతనికి అనుకూలంగా మాట్లాడాను,నన్ను తన అప్పుడిగా భావించాడు,మీలో నాకు నా తండ్రి కనిపిస్తున్నాడని చెమర్చిన కండ్లతో బాధపడినాడు, కాస్త ఓదార్పు,సానుభూతి,అతని గుండెలోని భారాన్ని కొంత మేర తగ్గించి, మనసును తేలికపరిచింది.అదే అదనుగా అప్పుడు నా కల్పనాచాతుర్యంతో ఓ ఊహా జనితమైన కథ అల్లుతూ,చెప్పడం ప్రారంభించాను **మొదటి అంకం:** నీవు నీ అమ్మ కడుపునబడిప్పుడే నీ పుట్టిన తేదీతోపాటే నీ మరణం తేదీ కూడా నిర్ణయించబడి వుంటుంది, ఉదాహరణకు నీ ఆయుషు ఓ డెబ్బై సంవత్సరాలు అనుకుందాము, అప్పటివరకూ నీవు ముక్కుతూ మూలుగుతూ ఎలాంటి పరిస్థితులెదురైనా బ్రతికుండాల్సిందే! ఈలోగా నీ నలభైయ్యవ ఏట నీవు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటే నీ ఆత్మ సరాసరి నీవు నమ్మే లోకానికి వెడుతుంది,అక్కడ గేట్లు తెరుచుకోవు,కారణం,నీ ఖాతాలో మరికొంత ఆయువును నిల్వవుంచుకుని అర్ధాంతరంగా పరలోకానికి వస్తే “నో ఎంట్రీ బోర్డ్” కనిపిస్తుంది, అటునుండి అటే వెదుకుతూ మరో లోకానికి వెడుతుంది నీ ఆత్మ,అక్కడా “ప్రవేశం లేదు”అనే బోర్డు దర్శనమిస్తుంది,నరకంలో యముడి నడిగినా,స్వర్గంలో ఇంద్రుడినడిగినా, ఏ లోకంలో ఏ దేవుళ్ళనడిగినా ఇవే సమాధానాలు వస్తాయి,నీ ఆత్మ డీలాపడిపోయి తిరుగు ప్రయాణంలో కిందికి వస్తుంది, తీరా వచ్చాక నీ దేహంలోకి వెడదామనుకునేలోపు నీ శవం కాలుతూనో,కుళ్ళుతూనో నీ ఆత్మకు కనిపిస్తుంది,అయ్యో ఇదేమిటి? అక్కడా ప్రవేశం లేదు,ఇక్కడా నా శరీరంలేదు,అని వాపోవడం నీ వంతవుతుంది, అప్పుడు నీకు ఇంకా ఎన్ని సంవత్సరాలు ఆయుషు వుందో అన్ని సంవత్సరాలు నీ ఆత్మకు ఎక్కడా చోటులేక పాడుబడిన బావులలోనో, డొంకలలోనో, స్థావరమేర్పచుకుని వచ్చేపోయే వాళ్ళను దయ్యమై పట్టి పీడిస్తూ వుంటావు,నిన్ను వదిలించు కునేందుకు దొడ్లుకడిగే చీపురు దెబ్బలతోనో,పాతచెప్పుల దెబ్బలతోనో నీ ప్రేతాత్మ వీపు వాచిపోతుంది, నీ ఆత్మ విలవిలలాడి పోతుంది,నీ ఆయుషు ఇంకా ఎన్ని సంవత్సరాలు మిగిలి వుందో అంతకాలం నీ ఆత్మ ఈ ఘోషకు గురౌతూనే వుంటుంది. **ఇక రెండవ అంకం:** మానవునికి ‘మరపు’ అనేది భగవంతుడిచ్చిన వరం, వైరాగ్యాలు కొంతకాలమే మనల్ని బాధపెడతాయి,స్మశాన వైరాగ్యం, పోయిన రోజు ఉన్నబాధ ఆ మరుసటి రోజుండదు,మరసటిరోజు బాధ దశదినకర్మ నాడుండదు, అదీ కాస్త అయ్యిందంటే సంవత్సరం తరువాత వచ్చే తద్దినం రోజుకసలే ఉండదు, అలాగే ప్రసూతి వైరాగ్యం, ఇది బిడ్డ పుట్టాక అప్పటివరకు పురిటి నొప్పులతో విలవిలలాడిన ఆ తల్లి ప్రసవమయ్యి బిడ్డ బయటి కొచ్చాక చూసుకుని, అన్నీ మర్చిపోతుంది, అదీ మర్చిపోయి పురిటినొప్పులు న్యాయని తెలిసీ మరలా మరో బిడ్డకు జన్మనివ్వడానికి ఆ తల్లి సిద్ధ పడుతుంది, **ఇక మూడవ అంకం:** నీవు పోయి ఓ ఆర్నెల్లో, సంవత్సరమో గడుస్తుంది,అద్దె డబ్బులు కట్టలేదని అద్దె ఇంటి యజమాని ఇంటిని ఖాళీ చేయిస్తాడు,నీ భార్య ఇద్దరి పిల్లలతో పుట్టింటికి చేరుకుంటుంది,ఆమె తల్లిదండ్రులు తనబిడ్డకు జరిగిన అనర్థాన్ని దిగమింగుకుంటూ పరస్పరం ఓదార్చు కుంటూ ఉండగా ఓ రోజు ఆమె తండ్రికి హటాత్తుగా గుండె నొప్పి వస్తుంది,ఐసీయూలో చేర్పించాక, అత్యవసర చికిత్స అనంతరం కాస్త కోలుకున్నాక ,తన బొట్టు కోల్పోయిన కూతుర్ని పిలిచి “తల్లీ నేనెప్పుడు పోతానో” తెలియదు, నేనున్నంత వరకేనమ్మా! నీకు కాస్త అండగా వుండ గలుగుతాను,నా తర్వాత నీ అన్న, తమ్ముడు,నీ అక్క,చెల్లెలు నిన్ను “విధవ” అనే చులకన భావంతో తూలనాడుతారు,నీకంటూ ఏ అండా ఉండదు,కాబట్టి నీవు రెండో పెళ్ళి చేసుకొమ్మని బ్రతిమాలుతాడు,అలా పలుమార్లు చెప్పగా చెప్పగా విని ఆ తండ్రి ఆవేదన చూడలేక తన తండ్రి మాటను కాదనలేక,తన భవిష్యత్తు కోసం,ఓ ఆసరా,ఆధారం కోసం పునర్వివాహానికి సిద్ధపడుతుంది, **ఇక నాలుగవ అంకం:** నీ ఆత్మకు ఎక్కడా చోటూ,శాంతీ,లేక ప్రేతాత్మగా అక్కడక్కడా కాలక్షేపంచేస్తున్న నీ ఆత్మకు ఓ రోజు ఏమీ తోచక నీ భార్య కానీ భార్య ఎలా వుందో,ఏమి చేస్తుందో చూడాలని పిస్తుంది,నీ ఆత్మకు బస్సు చార్జీలూ, రైలుచార్జీలూ, విమానం చార్జీలూ, వీసాలూ, పాసుపోర్టులూ అక్కరలేదు కదా! నీ ఆత్మ వెదకగా వెతకగా తన కొత్త భర్తతో థియేటర్ లో సినిమా చూస్తూ నీ భార్య కాని భార్య నీ ఆత్మకు కనిపిస్తుంది, అప్పుడు నీ ఆత్మ ఘోషిస్తుంది,నిన్ను అనతి కాలంలోనే మర్చిపోయి మళ్ళీ పెళ్ళికి సిద్ధపడినందుకు.ఇక నీ పిల్లల్ని చూడాలనిపించి నీ ఆత్మ వెదకగా వెదకగా విజయవాడ బస్ స్టేషన్ లో నీ కొడుకూ, హైదరాబాద్ రైల్వే స్టేషన్ లో నీ కూతురూ బిచ్చమెత్తుతూ కనిపిస్తారు,నీ భార్య కొత్త భర్త “నిన్ను మాత్రమే చేపడతాను,నీ పిల్లల్నికాదు”, అని పెట్టిన షరతుకు తలొగ్గిన ఫలితంగా నీ భార్య పరిస్థితి అలాగా,నీ పిల్లల దుస్థితి ఇలాగా ఉంటుంది..అని అంటూ ఉండగా రెండుకాళ్ళూ పట్టుకుని,నా భవితవ్యం ఎలా ఉండబోతోందో కళ్ళకు కట్టినట్లు చూపించారు గురువు,నేనిక “చచ్చినా చావను”,అని తేలిక బడ్డ మనసుతో భవిష్యత్తుపై ఆశతో ముందుకు సాగాడు. ఈ కథ వరకైతే సుఖాంత మయ్యింది, ఓ జీవితాన్ని నిలబెట్టిన తృప్తితో ఆ రాత్రి హాయిగా నిద్రపట్టిసింది,ఆ దంపతులు అప్పుడప్పుడు వచ్చి చెమర్చిన కండ్లతో కృతతలు చెబుతుంటారు. **అందరూ ఇలాగే చేస్తారా?** ఆత్మహత్య ప్రేరేపితులందరూ చివరి నిముషంలో తమ ఆత్మీయులకో,లేక అంతర్జాలంలో దొరికిన నావంటి అపరిచితునికో ఫోన్ చేస్తారనిగానీ, చెప్పిన మాట చెవికెక్కించుకుని, ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమిస్తారని గానీ చెప్పలేము. ఆత్మహత్య ప్రయత్నం ఆవేశంలో చేసే ఒక తీవ్రమైన మానసిక ప్రేరేపితమైన చర్యే గాని ఆలోచనా శక్తితో తీరికగా చేసేదికాదు.**కారణమేదయినా!**ఎవరి కారణాలు వారికి పెద్దవిగానే కనబడవచ్చు,కానీ జీవితం నిరంతర యుద్ధం లాంటిది,పోరాడి గెలవాలి, అంతేగానీ నిండు జీవితాన్ని అర్ధాంతరంగానూ బలవంతంగానూ ముగించడం వితగాదు, సమయమొచ్చినప్పుడు పుట్టుకా చావూ ఏదీ ఆగదు,దాగదు.అలాగే ఆకూ కాయా పండినప్పుడు దానంతట అదే రాలక మానదు, అలాగే జీవితం కూడా.**ఒక్క నిముషం!** ప్రస్తుత కాలంలో ఆత్మహత్యలకు చిన్న,పెద్ద కారణాలతోగానీ, హోదాలతో గాని,చిన్నా,పెద్దా,పేదా, ధనికా,ఆడా, మగా వంటి తేడాలతోగానీ పని లేదు,కష్టం వచ్చిన ప్రతివారూ ఇదే మార్గాన్ని ఎంచుకోవడం చాలా చాలా బాధాకరం. **ఆత్మహత్యానంతర సంక్షోభం** ఓ బిడ్డ ఆత్మహత్య ఆ తల్లిదండ్రులకు గర్భశోకాన్నీ,ఓ ఇంటి యజమాని నిష్క్రమణం భార్యా పిల్లలను అనాథలనూ,ఓ రైతు మరణం తాను నమ్ముకున్న కాస్త పొలాన్నీ ,కుటుంబాన్ని,ఓ రుణగ్రహిత మరణం ఆ కుటుంబాన్ని మరింత ఆర్థిక సంక్షోభం వైపుగానూ, ఓ విద్యార్థి అఘాయిత్యం ప్రపంచం ఓ మేధావినీ,ఓ ఉద్యోగి మరణం సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చే అవకాశాన్ని, కోల్పోవడం వంటి అత్యంత దారుణమైన సంక్షోభాలలోనికి పడవేస్తాయి..**ఆత్మహత్య మనస్తత్వశాస్త్రం ఏమిటి?** ఆత్మహత్యకు దోహదపడే అనేక అంశాలు ఉన్నాయి. సాధారణంగా, ఆత్మహత్య గురించి ఆలోచించే లేదా ఆత్మహత్య ద్వారా చనిపోయే వ్యక్తులు మానసిక బాధతో మునిగిపోవచ్చు, ఇది నిరాశ, నిస్సహాయత, ఒంటరితనం, విచారం, కోపం, అపరాధం లేదా సిగ్గు లేదా అర్థరహితంగా అనుభవించబడుతుంది ఆత్మహత్య యొక్క మెదడు రసాయన శాస్త్రం ఏమిటి? ఆత్మహత్యకు అత్యంత సాధారణ మార్గం నిరాశ, ఇది ఆత్మహత్య చేసుకునే వారిలో మూడింట రెండు వంతుల మందిని బాధపెడుతుంది. కెనడాలోని పరిశోధకులు ఆత్మహత్య చేసుకున్న నిరాశ చెందిన వారిలో మెదడులో అత్యంత సమృద్ధిగా ఉండే న్యూరోట్రాన్స్మిటర్లలో ఒకటైన GABA అనే రసాయనానికి గ్రాహకాల అసాధారణ పంపిణీ ఉందని కనుగొన్నారు . **Gaba దేనికి ఉపయోగించబడుతుంది?** గబ (గామా-అమినోబ్యూట్రిక్ ఆమ్లం) అనేది ప్రధానంగా కేంద్ర నాడీ వ్యవస్థలో నిరోధక న్యూరోట్రాన్స్మిటర్‌గా ఉపయోగించబడుతుంది, న్యూరోనల్ ఉత్తేజితతను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.. ఇది తరచుగా శాంతపరిచే ప్రభావాలతో ముడిపడి ఉంటుంది మరియు ఆందోళన, ఒత్తిడి మరియు భయానికి సంబంధించిన నాడీ కణాల హైపర్యాక్టివిటీని నియంత్రించడంలో సహాయపడుతుందని నమ్ముతారు. నిద్రలేమి, ఆందోళన రుగ్మతలు మరియు కొన్ని న్యూరోడిజెనరేటివ్ వ్యాధుల చికిత్సలో దాని సంభావ్య ప్రయోజనాల కోసం గబ కూడా అన్వేషించబడుతుంది. ఆత్మహత్యకు సంబంధించిన 3 దశల సిద్ధాంతం ఏమిటి?2015లో ప్రచురించబడినప్పటి నుండి ఆత్మహత్యకు సంబంధించిన మూడు-దశల సిద్ధాంతం (3ఎస్టి) గణనీయమైన ఆదరణ పొందింది. 3ఎస్టి అనేది సంక్షిప్త, ఆధారాల ఆధారిత మరియు ఆచరణీయమైన సిద్ధాంతం, ఇది ఆత్మహత్యను నాలుగు అంశాల పరంగా వివరిస్తుంది: నొప్పి, నిరాశ, సంబంధం మరియు ఆత్మహత్య సామర్థ్యం . **ఆత్మహత్య సిద్ధాంత పితామహుడు ఎవరు? సూసైడ్:** ఎ స్టడీ ఇన్ సోషియాలజీ ( ఫ్రెంచ్ :(లే సూసైడ్): ఎటుడ్ డి సోషియోలాజీ ) అనేది 1897లో ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త ఎమిలే దర్క్‌హైమ్ రాసిన పుస్తకం దర్క్‌హీమ్ ప్రకారం ఆత్మహత్య అనే పదం బాధితుడు స్వయంగా చేసిన సానుకూల లేదా ప్రతికూల చర్య ఫలితంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంభవించే అన్ని మరణాలకు వర్తిస్తుంది, ఆ చర్య ఈ ఫలితాన్ని ఇస్తుందని అతనికి తెలుసు. దర్క్‌మ్ మొదట ఆత్మహత్యకు గల కారణాలను గుర్తించడంపై దృష్టి పెడతాడు తరువాత వాటి కారణాల ప్రకారం ఆత్మహత్యల వర్గీకరణను ప్రతిపాదిస్తాడు.**నివారణ:** ఆత్మహత్య చేసుకోవాలని భావన నుండి మిమ్మల్ని మీరు ఎలా కాపాడుకోవాలి?**మానసిక ఆరోగ్యానికి చికిత్స పొందండి.** మీరు అంతర్లీన కారణానికి చికిత్స పొందనట్లయితే మళ్లీ మళ్లీ ఆత్మహత్య ఆలోచనలు తిరిగి వచ్చే అవకాశం ఉంది. సరైన చికిత్స పొందినప్పుడు మీ జీవితం పట్ల మీకు కొత్త ఆశలు చిగురిస్తాయి. మిమ్మల్ని సురక్షితంగా ఉంచడంలో సహాయపడతాయి. మీ కష్ట సుఖాలను మీ భావోద్వేగాలను మీ పెద్దలతోనూ, మీ కుటుంబ సభ్యులతోనూ,మీ స్నేహితులతోను పంచుకోండి. మీ కష్టసుఖాలను సానుభూతితో విని మీకు ధైర్యం చెప్పే అవకాశం ఉంది. మీరు మీ సన్నిహితులతో సత్సంబంధాలను కలిగి ఉండటం,వారి మద్దతు పొందడం ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. **ఒకటి గుర్తుంచుకోండి** ఆత్మహత్య భావాలు కేవలం తాత్కాలికమైనవి.ప్రతి ప్రాణికి ఎన్నో జన్మలెత్తిన తర్వాత మాత్రమే ఈ ఉత్తమమైన మానవ జన్మ బహుమతిగా లభిస్తోంది.ఎవరి జీవితం వడ్డించిన విస్తరి కాదు, ఈ మానవ జన్మలోనే సుఖాలు దుఃఖాలూ ,కష్టాలు కన్నీళ్లు, మిత్రత్వం శతృత్వం, పాపములు పున్యములు, ప్రకృతీ వికృతులు అనివార్యంగా ఉంటాయి,ప్రతి జన్మకు ఒక కారణం ఉంటుంది. ఆ కారణాలను తెలుసుకొని తగిన జ్ఞానాన్ని అనుభవాన్ని పొంది సమాజంలో ఆదర్శవంతమైన జీవనం గడిపిన వారే కారణ జన్ములుగా మిగులుతారు. **“తల్లి గర్భము నుండి ధనము** తేడెవ్వడు?”ఈ పద్యం “నారసింహ శతకం”లోనిది,”ధనము”అనే పదానికి ఎంతో విస్తృతమైన అర్థాన్ని అన్వయించుకోవచ్చు.అవే ఐశ్వర్యములు, దీనిలో 1)నౌకర్లు 2)సహచరులు 3)పుత్రులు 4)మిత్రులు 5)బంధువులు 6వాహనములు 7)ధనము 8)ధాన్యము ఈ అష్టైశ్వర్యములు ఎనిమిదింటిని మనం కష్టపడి సంపాదించుకోవలసినవేగాని, అయాచితంగా వచ్చేవి కావు,పోరాడి గెలవాల్సిందే. పుట్టుక చావు నీ చేతిలో లేదు,ఈ మధ్యకాలమే నీకు నీవుగా లిఖించుకోవలసిన పేజీ,అదే బాల్యం,యవ్వనం, కౌమార్యం,వృద్ధాప్యం వీటిలోనే నీ చదువు,ఉద్యోగం, కీర్తిప్రతిష్టలు, వివాహం,పిల్లలు,వారి ప్రయోజకత్వం ఇమిడి ఉన్నాయి, వీటిని సాధించుకోవడంలోనే ఓ తీయని నొప్పితో కూడిన అనుభూతులు,భావోద్వేగాలు ఇమిడి ఉన్నాయి, అందుకే పెద్దలంటారు”కామిగానివాడు మోక్షగామి కాడు”అని.ఖాళీ పేజీ అలాగే వదిలేసి వెళ్ళిపోతే పరిక్ష రాయకుండా ఖాళి జవాబు పేపర్ ఇచ్చి వెళ్ళే ఓ పనికిమాలిన అనామకుడిగా మిగిలిపోతావు.“ప్రయత్నించి ఓడినా గెలిచినట్లే,కానీ ప్రయత్నించకుండా గెలిచినా ఓడినట్లే””కుదిరితే పరుగెత్తు,లేకపోతే నడువు,అదీ చేతకాకపోతే పాకుతూ పో!”శ్రీశ్రీ, మాటను ఈసందర్భంగా గుర్తుచేసుకుందాము.



# శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు పారితోషికం అందజేత



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు11:** మాసబ్ ట్యాంక్ లోని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం డా. కె.వి. రమణాచారి, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ సలహాదారుల చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పారితోషకం, నోట్‌బుక్స్ అందజేశారు. వారి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో నిలిచిన జాస్మిన్, రుత్విక్ లకు ఈ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి మాట్లాడుతూ, విద్య వల్ల మనిషి ఉన్నత శిఖరాలకు ఎలా చేరుకోగలడో వివరించారు. తాను జీవితంలో ఎంత కష్టపడి చదువుకుని ఈ స్థాయికి వచ్చారో విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, దాన్ని చేరుకోవడానికి కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించగా, బుర్రా మోహనకృష్ణ స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, రచయిత శ్రీధర్, మూర్తి, విద్య, నిఖిల్ రెడ్డి, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బజ్జూరి వారి ఇంట వివాహ కోలాహలం

- ఆగస్టు 14న హైదరాబాద్‌లో మహోత్సవం






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు11:**వజ్ర వైడూర్యాల వ్యాపారంలో అగ్రగామిగా కీర్తి గడించిన బజ్జూరి వైకుంఠం ఇంట పెళ్లి సందడి మొదలైంది. వారి కుమార్తె శ్రీయ వివాహం ఆగస్టు 14న హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా వరంగల్‌లోని వారి స్వగృహంలో నిన్న ప్రత్యేక వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇల్లంతా రంగురంగుల పూల దండలతో, వెలుగుల కాంతులతో, మంగళ వాయిద్యాల మధురనాదాలతో పండుగ వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు, స్నేహితులు, సన్నిహితులు తాళమేళాలతో, హారతీ పళ్ళతో, హర్షోత్సాహాల మధ్య పెళ్లికూతురి చుట్టూ తిరుగుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై కాబోయే దంపతులు శ్రీయ-నిఖిల్‌లను ఆశీర్వదించారు. వీరిలో ముఖ్యంగా ప్రముఖ ముక్కు-గొంతు వైద్య నిపుణులు, విశ్రాంత కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రమేశ్ కుమార్, వరంగల్-ఖమ్మం జిల్లాల విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఫెడరేషన్ ఆఫ్ ఎల్‌పీజీ డీలర్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎల్డిఐ) జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్తలు నాగకిషన్, కుమారస్వామి,గిరిధార చారి,రాజేందర్,దుర్గ ప్రసాద్, సతీష్ మైదో తదితరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పలువురు అతిథులు మీ బంధం తులసి హారంలా శాశ్వత సువాసనలతో నిలవాలి", "మీ కొత్త జీవన ప్రయాణం ప్రేమ, ఆనందం, ఐశ్వర్యంతో నిండిపోవాలి" అంటూ నూతన దంపతులను ఆశీర్వదించారు. సంప్రదాయబద్ధంగా తాళమేళాల మధ్య పెళ్లికూతురు నిన్న హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆగస్టు 14న జరిగే వివాహ మహోత్సవానికి ఆమె సిద్ధమవుతున్నారు.

# నీ బలం దైవీసంపదలకు ఇవ్వు ఆసురీసంపదను పారద్రోలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 11:**మనిషికి అన్ని ఉన్నప్పుడు (సంపదలు ఇల్లు, కారు, బంగారం, పదవి) అహంకారం. అంతా ఉడిగిపోయిన తరువాత శ్రద్ధ. శ్వాసలున్నంత వరకు ఎవరన్నా లెక్కలేదు. శ్వాస, పదవి ఎగిరిపోయే సమయంలో డాక్టర్ల, అధికారుల కాళ్ళ మీద పడతాం. వాళ్ళు మాత్రం ఏం చేస్తారు? వాళ్ళ దగ్గర మందు ఉంటుందే గాని ఆయుష్షు ఉండదు గదా! రోగానికి మందు ఉంటుంది గాని రోగికి మందు ఉండదు. కనుక ఓ మానవుడా! నీ ఘడియ ఘడియా అయిపోతున్నదని గడియారం టకటకా గంటలు కొట్టి హెచ్చరికలు చేసున్నది. ఖబడ్దార్, మేలుకో! మేలుకొని దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో. నీలో జరిగే ఈ ఆసురీసంపదకు (అవినీతి, అహంకారం, స్వార్థం) దైవీసంపదకు (నీతి, నిజాయితీ, ధర్మం) మధ్య పోరాటాన్ని గమనించు. నీ బలం దైవీసంపదకు ఇవ్వు. ఆసురీసంపదను పారద్రోలు. అప్పుడే నీ లక్ష్యం నెరవేరుతుంది.

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !



దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృథా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్తతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించుకోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

- ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉంది
- ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదు
- హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు11:** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజర్రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రింందించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు.

# చర్చి కేంద్రంగా రాజకీయ చదరంగం



బలవంతంగా మతమార్పిడి, మానవ అక్రమ రవాణా నేరారోపణలపై కేరళకు చెందిన ఇద్దరు నన్స్ (క్రైస్తవ సన్యాసినులు)ను చత్తీస్‌గఢ్ పోలీసులు జులై 25న అరెస్టు చేశారు. దీంతో విపక్షాలు తీవ్ర నిరసన పాటించడం ప్రారంభించాయి. తూర్పు, పడమరలుగా ఉండే ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ పార్టీలు అత్యవసర ఐక్యతను ప్రదర్శించాయి. ప్రత్యేక ప్రతినిధి వర్గాలను చత్తీస్‌గఢ్‌కు పంపాయి. చత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వమే ఉన్నప్పటికీ, వారి భజరంగదళ్ మూకల నిర్వాకం వల్లనే ఈ అరెస్టులు జరిగినప్పటికీ కేరళ బిజెపి మాత్రం ఈ సంఘటనపై రాజకీయంగా ఒక ప్రతినిధి బృందాన్ని చత్తీస్‌గఢ్‌కు పంపింది. మొత్తం మీద వీరందరి ప్రయత్నాల ఫలితంగా చివరకు ఎన్ఐఎ కోర్టు ఇద్దరు నన్‌లకు బెయిల్ మంజూరు చేసింది. కేరళకు చెందిన క్రైస్తవ మిషనరీలకు ఉత్తరాదిలో చట్టపరమైన ఇబ్బందులు, అకారణ శత్రుత్వం ఎదురు కావడం ఇది మొట్టమొదటిసారి కాదు. అయితే ఈ కేసులో ప్రత్యేకంగా తీవ్ర రాజకీయ ప్రతిధ్వని, బలమైన స్పందన లభించడానికి కారణం ఆ నన్స్ కేథలిక్కులు. కొన్ని నెలల్లో కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేథలిక్ నన్స్‌ను నిర్బంధంలో ఉంచడం ఆగ్రహావేశాలకు దారితీసింది. కేరళలో హిందువులు, ముస్లింలు, తరువాత మూడో భారీ సామాజిక వర్గం క్రైస్తవులే. ముఖ్యంగా కేథలిక్ క్రైస్తవుల ప్రభావం చెప్పుకోతగినంతగా ఉంటోంది. విద్యారంగం, ఆరోగ్య భద్రత, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనే కాదు, రాజకీయాల్లో, పాలనా విధానాల్లో కూడా వారి ప్రాముఖ్యత కనిపిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సామాజిక వర్గం రాజకీయ కార్యకలాపాలతో నిమగ్నమైంది. భారీ ఎత్తున యువత పశ్చిమ దేశాలకు వలసపోతుండడం, తదితర సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. రాజకీయాలపై చర్చికి పట్టు ఎంత ఉందో అస్పష్టమే అయినప్పటికీ చత్తీస్‌గఢ్ సమస్య చర్చిని తిరిగి రాజకీయ ప్రభావం వైపు మళ్లిస్తోంది.